www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

ప్రైవేటు కళాశాలల దోపిడీ..!




3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 32 | మంగళవారం | 03 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# జరిగిన తప్పుల్ని సరిదిద్దుతాం

- రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది
- తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్
- పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఎగరేసిన ముఖ్యమంత్రి



తొలిఅడుగు, హైదరాబాద్ : డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం... అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో సీఎం జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు-యువకులు, ఉద్యోగులు-మహిళలు, మేధావులు, కవులు-కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తు న్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచి నా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళుతున్నాం. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్ ను ప్రక్షాళన

2లో..



## మిలటరీ క్యాంపుపై కొండచరియలు

- ముగ్గురు మృతి - ఆరుగురి జాడ గల్లంతు

తొలిఅడుగు, సిక్కిం: ఈశాన్య భారతంలో వర్షాలు బెంబేలెత్తిస్తున్నాయి. సిక్కింలోని ఛటేన్‌లో మిలటరీ క్యాంపుపై కొండచరియలు విరిగిపడటంతో ముగ్గురు భద్రతా సిబ్బంది మృతిచెందగా.. ఆరుగురి జాడ గల్లంతయింది. ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భారీగా వర్షాలు కురియడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు రక్షణ శాఖ అధికారి

2లో..

## కామాంధుడికి 30 ఏళ్లు జైలు



తొలిఅడుగు, చెన్నై: తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై లైంగిక దాడి కేసులో చెన్నై కోర్టు సోమవారంనాడు సంచలన తీర్పు ఇచ్చింది. కేసులో నిందుతుడైన జ్ఞానశేఖర్‌ను దోషిగా ప్రకటించిన కోర్టు తాజాగా అతనికి జీవిత

2లో..



## నీట్ పీజీ పరీక్ష వాయిదా

తొలిఅడుగు, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పీజీ ప్రవేశాల కోసం జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్ పీజీ పరీక్ష వాయిదా వేసింది. సింగిల్ షిఫ్ట్ లోనే పరీక్ష నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలే ఈ నిర్ణయానికి కారణమయ్యాయి. నీట్ పీజీ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉంది. అయితే ఎంబీబీఎస్ తో పాటు డెంటల్ కోర్సుల్లో ప్రవేశాలకు రెండు షిఫ్ట్ లకు బదులుగా ఒకే షిఫ్ట్ లో పరీక్ష నిర్వహించాలని దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ కు ఒకే షిఫ్ట్ లో పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది



తొలిఅడుగు, సిద్దిపేట: బీసీ కులగణన దేశానికి ఆదర్శం గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ (వ్యాఖ్యాని ంచారు. ఇవాళ (జూన్2) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలోని క్రికెట్ స్టేడియ ంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని

2లో..

## తెలంగాణలో ఎకోటౌన్ నమూనా



తొలిఅడుగు, హైదరాబాద్ : జపాన్‌లోని కిటాక్యుషు నగరం తరహాలో హైదరాబాద్‌లో ఎకో టౌన్ నమూనాను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసమే అనేక జపాన్

2లో..

# ఎండుతున్న పాక్ డ్యామ్‌లు

- రెండు కీలక డ్యామ్‌లలో సగానికి పడిపోయిన నీటి నిల్వలు
- సాగునీటి సంక్షోభం, ఖరీఫ్‌పై తీవ్ర ప్రభావం పడనుందని ఆందోళన
- ఉగ్రవాదంతో పాకిస్థానే ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని భారత్ గట్టి బదులు

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: పహల్గామ్ ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించిన భారత ప్రభుత్వం పాకిస్థాన్ తో గతంలో జరిగిన సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ వ్యూహాత్మక నిర్ణయం ప్రస్తుతం ప్రభావం చూపిస్తోంది. సింధు జలాలను నిలిపివేయడంతో పాకిస్థాన్ లో నీటి కరవు ఏర్పడింది. ఇది పాకిస్థాన్ లో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం

2లో..




## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

- ఎక్స్ వేదికగా తెలంగాణ ప్రజలకు విషెస్ తెలిపిన చంద్రబాబు
- తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటేనన్న ఏపీ సీఎం

తొలిఅడుగు, అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన ట్వీట్ చేశారు. "తెలుగు రాష్ట్రాలుగా వేరైనా తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. 11వ

2లో..




# ఎండుతున్న పాక్ డ్యామ్ లు

మొదటిపేజీ తరువాయి

చూపుతోంది. పాకిస్థాన్‌లోని కీలకమైన మంగ్లా (జీలం నదిపై), తర్బేలా (సింధు నదిపై) డ్యామ్‌లలో నీటి నిల్వలు గణనీయంగా పడిపోవడంతో ఖరీఫ్ (వేసవి పంటల) సాగు ప్రమాదంలో పడింది. ఈ రెండు డ్యామ్‌లు పాకిస్థాన్‌లోని పంజాబ్, సింధ్ ప్రావిన్స్‌లలో వ్యవసాయానికి, జలవిద్యుత్ ఉత్పత్తికి అత్యంత కీలకం. ప్రస్తుత నీటి కొరత ఈ నెలలో ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యే నాటికి మరింత తీవ్రరూపం దాల్చవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన హిమానీనదాల పరిరక్షణపై అంతర్జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, సింధు నదీ బేసిన్ నీటి పంపకాన్ని నియంత్రించే సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా నిలిపివేసిందని ఆరోపించారు. సింధు నదీ వ్యవస్థ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) తాజా అంచనాల ప్రకారం, పాకిస్థాన్ మొత్తం నీటి ప్రవాహంలో 21% కొరతను, రెండు కీలక డ్యామ్‌లలో దాదాపు 50% నీటి నిల్వల కొరతను ఎదుర్కొంటోంది. భారత్ నుంచి చీనాబ్ నది ప్రవాహాలు అకస్మాత్తుగా తగ్గడం వల్ల ఖరీఫ్ సీజన్ ఆరంభంలో నీటి కొరత మరింత పెరుగుతుందని ఐఆర్ఎస్ఏ ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, సింధు జలాల ఒప్పందం ఉల్లంఘనకు తమను నిందించడం మానుకోవాలని భారత్ పాకిస్థాన్‌కు స్పష్టం చేసింది. తజికిస్థాన్‌లోని దుషాన్‌బేలో జరిగిన ఐక్యరాజ్యసమితి హిమానీనదాల సదస్సులో కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ మాట్లాడుతూ.. పాకిస్థానే ఉగ్రవాదం ద్వారా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. "ఈ వేదికను దుర్వినియోగం చేసి, సంబంధం లేని అంశాలను ప్రస్తావించడానికి పాకిస్థాన్ చేసిన ప్రయత్నాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము" అని ఆయన వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి



రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, అభివృద్ధి పథంలో సాగాలని కోరుకుంటున్నాను. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడుతూ వికసిత్ భారత్–2047 నాటికి అగ్రస్థానానికి చేరుకోవాలని, తెలుగు జాతి తిరుగులేని శక్తిగా నిలవాలని.. ఇందులో ప్రతి తెలుగు పౌరుడు భాగస్వామి కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని చంద్రబాబు తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.

# మిలటరీ క్యాంపుపై కొండచరియలు

మొదటిపేజీ తరువాయి

ఒకరు సోమవారం నాడు ప్రకటన జారీ చేశారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టామని, ఇంతవరకూ మూడు మృతదేహాలను వెలికి తీశామని సదరు అధికారి వెల్లడించారు. నలుగురికి స్వల్ప గాయాలయినట్టు చెప్పారు. జాడగల్లంతైన ఆరుగురి కోసం గాలిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సిక్కింలో గత వారం రోజులుగా ఎడతెగని వర్షాలు కురుస్తుండటంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. తీస్తా నది ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తుండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలను అప్రమత్తం చేశారు. నార్త్ సిక్కింలోని తీంగ్, చుంగ్‌తాంగ్‌లో కొండచరియలు విరిగిపడటంతో పలు రోడ్లు మూసివేశారు. కాగా, అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాలోనూ భారీ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అసోంలోని పలు ప్రధాన నదులు ప్రమాదకరస్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో 20కి పైగా జిల్లాల్లో వరదనీటితో ప్రజలు ఇక్కట్లుపడుతున్నారు. నైరుతి రుతుపవనాలు రావడంతో ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం అరుణాచల్ ప్రదేశ్‌లో నమోదయినట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అవసరమైన సహాయక చర్యలు చేపడుతోందని చెప్పారు.

# కామాంధుడికి 30 ఏళ్లు జైలు

మొదటిపేజీ తరువాయి

ఖైదు విధించారు. కనీసం 30 సంవత్సరాలైన జైలు శిక్ష అనుభవించాల్సిందేనని కోర్టు తీర్పు ఇచ్చింది. నేర తీవ్రతను ప్రస్తావిస్తూ జడ్జి ఎం.రాజలక్ష్మి ఈ తీర్పును ప్రకటించారు. ఘటన జరిగిన ఐదు నెలల్లోనే ఈ కేసులో తీర్పు వెలువడటం విశేషం. భారతీయ న్యాయ సంహితలో పలు సెక్షన్లు, ఇన్ఫర్మేషన్ యాక్ట్, తమిళనాడు ప్రొహిబిషన్ ఆఫ్ హెరాస్‌మెంట్ ఆఫ్ ఉమన్ యాక్ట్ కింద జ్ఞానశేఖరన్‌పై మోపిన అభియోగాలు నిరూపణ కావడంతో అతన్ని దోషిగా ప్రకటిస్తూ కోర్టు గత వారం తీర్పు ఇచ్చింది. దీంతో అతన్ని అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు తరలించారు. సోమవారంనాడు కోర్టు తీర్పు నేపథ్యంలో అతన్ని జైలు నుంచి కోర్టు ముందు హాజరుపరిచారు.

అన్నా వర్సిటీ వద్ద బిర్యానీ అమ్ముకునే జ్ఞానశేఖరన్ గత ఏడాది డిసెంబర్ 23వ తేదీ రాత్రి క్యాంపస్‌లోకి చొచ్చుకొచ్చి విద్యార్థిని తన ఫ్రెండ్‌తో మాట్లాడుతుండగా చాటుగా మొబైల్ ఫోన్ నుంచి దానికి రికార్డు చేశాడు. దానిని లీక్ చేస్తానని, విద్యార్థిని తండ్రి, కాలేజీ అధికారులకు పంపుతానని బెదరించారు. అక్కడున ఫ్రెండ్‌ను కొట్టి ఆ విద్యార్థినిని సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. ఆమె ఐడీ కార్డు, తండ్రి ఫోన్ నెంబర్ ఫోటోలు తీసుకుని, తనను కలుస్తూ ఉండమని, లేదంటే వీడియోలు లీక్ చేస్తానని బెదిరించాడు. కాగా, ఈ ఘటనతో విద్యార్థిలోకం భగ్గుమంది. రాజకీయ విమర్శలు, ఆందోళనల నేపథ్యంలో కేసును సిట్‌కు అప్పగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది.

# జరిగిన తప్పుల్ని సరిదిద్దుతాం

చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త,సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించామని గుర్తు చేశారు. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చెప్పారు.

# బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచింది

మొదటిపేజీ తరువాయి

3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# నీట్ పీజీ పరీక్ష వాయిదా...!

దీంతో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సింగిల్ షిఫ్ట్ లో పరీక్ష నిర్వహణ సాధ్యం కాకపోవడంతో బోర్డు ఇవాళ కీలక నిర్ణయం ప్రకటించింది. సుప్రీంకోర్టు నిర్ణయం అమలు చేయాలంటే పలు మార్పులు చేయాల్సి ఉంటుందని ప్రకటన విడుదల చేసింది. పరీక్షా కేంద్రాల సంఖ్యను పెంచడం, అభ్యర్థులందరికీ ఒకేసారి వసతి కల్పించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటి అంశాలను పేర్కొంది. ఈమేరకు నీట్ పీజీ పరీక్ష పారదర్శకంగా జరిపేందుకు ఏర్పాట్లు చేసుకునేందుకు వీలుగా పరీక్షలు వాయిదా వేసినట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ తెలిపింది. త్వరలోనే నీట్ పీజీ పరీక్షల కొత్త తేదీ వెల్లడిస్తామని పేర్కొంది. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నీట్ పరీక్షల్లో అక్రమాలపై ఇప్పటికే విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పారదర్శకత ఉండాలంటే సింగిల్ షిఫ్ట్ లో పరీక్షలు నిర్వహిచాలని సుప్రీంకోర్టు సూచించింది. అలాగే సురక్షితమైన పరీక్షా కేంద్రాల్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నీట్ పీజీ పరీక్షను ఒకే షిఫ్ట్ లో నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది. ఇందుకు



మొదటిపేజీ తరువాయి

అనుగుణంగానే ఇవాళ పీజీ పరీక్షల్ని వాయిదా వేసింది.

# తెలంగాణలో ఎకో టౌన్ నమూనా

మొదటిపేజీ తరువాయి




రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసమే అనేక జపాన్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. సోమవారం కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతిని?ధి బృందంతో ఐటీసీ కాకతీయ హోటల్‌లో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, కిటాక్యుషూ మధ్య పరస్పర సహకార ఒప్పందాలు జరిగాయి. అనంతరం కిటాక్యుష నగర మేయర్‌తో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళు_న్నామన్నారు. ఏప్రిల్‌లో జపాన్‌ను సందర్శించినప్పుడు అక్కడి అభివృద్ధిని, పనితీరును చూడడంతోపాటు ఎకో టౌన్ మోడల్‌లో ఉన్న కిటాక్యుషూ నగరం నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు, ఆ ప్రేరణతోనే హైదరాబాద్‌లో ఎకోటౌన్ తరహా నమూనాను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ, కిటాక్యుష మధ్య కుదిరిన ఒప్పందం.. సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాలు, పట్టణ ఆవిష్కరణల్లో సహకారానికి పునాది కానుందని పేర్కొన్నారు. మూసీనది అభివృద్ధి, పునరుజ్జీవ ప్రాజెక్టుపై తమ దృష్టి ఉందన్నారు. తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడం తమ ప్రథమ ప్రాధాన్యమని చెప్పారు. రాష్ట్ర యువత జపనీస్ భాష నేర్చుకోవాలనుకుంటున్నారని, అదే సమయంలో జపాన్‌లో అవకాశాలను కోరుకుంటున్నారని సీఎం అన్నారు. జపాన్ ప్రభుత్వ సహకారంతో వారికి జపనీస్ నేర్పించాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. హైదరాబాద్– కిటాక్యుష మధ్య విమాన ప్రయాణాలకు అనువుగా అనుసంధానం కోసం కూడా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కిటాక్యుష నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉందన్నారు.

– రాష్ట్రంలో 80 ఎకరాల్లో ఎకో టౌన్..


భావితరాల అవసరాలకు అనుగుణంగా జపాన్‌లోని కిటాక్యుష నగరం స్ఫూర్తితో రాష్ట్రంలో 80 ఎకరాల్లో ఎకో టౌన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ,కిటాక్యుష నగరం మధ్య కుదిరిన పరస్పర సహకార ఒప్పందం ఇందుకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సోమవారం టీహబ్‌లో రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'తెలంగాణ రైజింగ్ 2047' అనే లక్ష్యంతో అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా మార్చాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రానికి సుమారు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో జపాన్ కంపెనీలు మరిన్ని పెట్టుబడులు పెట్టేలా ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన 50 మంది యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు లభించాయని, మరింత మందికి దక్కేలా టాంకాం లాంటి ప్రభుత్వ సంస్థల ద్వారా జపనీస్ భాషను నేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో సీఎస్ రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేశ్‌రంజన్, సీఎం కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఈవో మధుసూదన్, సీఐఐ తెలంగాణ చైర్మన్ శివప్రసాద్

# ప్రైవేటు కళాశాలల దోపిడీ..!




- ☐ ఇష్టారాజ్యంగా ఇంటర్ కాలేజీల్లో ఫీజులు
- ☐ ఉన్నత చదువులకు లక్షలు పోయాల్సిందే
- ☐ రెసిడెన్షియల్ కు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు వసూలు
- ☐ ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ఇంటర్ బోర్డు
- ☐ విద్యార్థి సంఘాల మండిపాటు

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ లో ప్రయివేటు ఇంటర్ కాలేజీ ఫీజులకు తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువు అందించాలని, ఉన్నత స్థానాల్లో చూడాలని ఆశపడుతుంటారు. అందుకు అనుగుణంగానే కార్పొరేట్ చదువుల భ్రమలో పడి విద్యార్థులను ప్రయివేటు కాలేజీల్లో చేర్పిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా ప్రయివేటు కాలేజీల్లో అందులో హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లోని కార్పొరేట్ కాలేజీల్లో ఫీజులు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని ఓ పేరు పొందిన కాలేజీలో అడ్మిషన్ కోసం వెళ్లిన పేరెంట్స్ షాక్ తగిలింది. ఆ ఫీజుల గురించి తెలిసిన తల్లిదండ్రులు షాకయ్యారు. ఒక్క ఫస్టియర్ కే ఇన్ని లక్షల ఫీజు అంటు వాపోతున్నారు..ఇలా రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థుల తల్లిదండ్రులు చాలా మందే ఉన్నారు.




**– రెండు వేల నుంచి రూ.5 లక్షల వరకు ఫీజుల వసూళ్లు చేస్తున్న యాజమాన్యం**

ఇంటర్మీడియట్ కీలక దశ కావడంతో భారీగానే ఫీజులు వసూలు చేస్తున్నారు కార్పోరేట్ కళాశాలల యాజమాన్యాలు. ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలల్లో ఏడాదికి లక్ష రూపాయల నుంచి 3 లక్షల వరకు తగ్గకుండా వసూలు చేస్తున్నారు. మరో పక్క రెసిడెన్షియల్ తో కూడిన విద్యకు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కనీస సౌకర్యాలు లేకుండా అద్దె భవనాల్లో కళాశాలలతో పాటు హాస్టల్ కొనసాగుతుంది. అయినప్పటికీ ఫీజుల విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గరు. అంతటి దోపిడీ యెత్తున జరుగుతోంది. ప్రతి ఏటా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో సుమారు 5 నుండి 7 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు టెన్త్ పాస్ అయి ఇంటర్ లో చేరుతున్నారు. ఈ విధంగా ప్రతిఏటా సుమారుగా ఫస్టియర్, సెకండియర్ కలిపి 13. లక్షల వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఇంటర్ చదివే విద్యార్థులు ట్యూషన్ ఫీజు కింద రూ. రెండు వేల లోపే చెల్లించాల్సి ఉంటుంది. ఫస్టియర్ కు రూ.1760, సెకండియర్ కు రూ.1940 ఇంటర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజులుగా కాలేజీలకు చెల్లించాలి. కానీ ఇది ఎంత వరకు కార్పొరేట్ కాలేజీలు అమలు చేస్తున్నాయనే ప్రశ్నకు ఇంటర్ బోర్డు వద్ద సమాధానం లేదు. ఇంటర్ బోర్డు నిబంధనలు ఉల్లఘించి కాలేజీలు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ ప్రక్రియపై విద్యార్థి సంఘాలు ఇంటర్ బోర్డు ను సంప్రదించి చర్యలు తీసుకోవాలని డిమాండ్. చేస్తున్నాయి. కొన్ని పేరున్న కాలేజీలు అయితే ఇంటర్ బోర్డునే శాసించే స్థాయిలో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నా యని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**– నిర్లక్ష్యంగా ఇంటర్మీడియట్ బోర్డు...!**



ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల ను పర్యవేక్షించడంతో పాటు ఫీజుల ను కట్టడి చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఇంటర్ బోర్డు అదికారుల పర్యవేక్షణ లోపించడంతో మరింత రెచ్చిపోతున్నారు. అయితే ప్రభుత్వం ఫీజులను కట్టడి చేసేలా నివేదించాల్సిన ఇంటర్ బోర్డు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావొస్తోంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఫీజులపై సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేదంటే విద్యాశాఖ కు చెడ్డపేరు రావడం ఖాయమని నవ తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు పవన్ అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో సుమారుగా 9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కాలేజీల్లో చదువుతుంటే అందులో ప్రయివేటు కాలేజీల్లో చదువుతున్నవారే 90 శాతం వరకు ఉన్నా రు. ఏదైనా ఆర్థిక కారణాలతో ఫీజు చెల్లించపోతే విద్యార్థిపై ఒత్తిడి పెరిగి ఉన్నత చదువుకు దూరమయ్యే పరిస్థితులు కల్పిస్తు న్నాయి ప్రయివేటు కాలేజీలు..

**– నో ఫైర్ సేఫ్టీ..**

హైదరాబాద్ లోని కొన్ని ప్రయివేటు జూనియర్ కాలేజీలు షాపింగ్ కాంప్లెక్స్ లలో నడుస్తున్నాయని, దీనిపై అగ్నిమాపక శాఖ గతంలో అభ్యంతరం కూడా తెలిపింది. ఇప్పటివరకు వాటిలో ఏ కాలేజీ కూడా అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేయకపోవడం గమనార్హం. తెలంగాణలో మొత్తం 3,216 ఇంటర్ కాలేజీలు ఉన్నాయి, వీటిలో 1,602 ప్రభుత్వ కాలేజీలు, 1,571 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. ఇక కోడ్ లేని కళాశాలలో ఐతే లెక్కే లేవు ప్రవేట్ కాలేజీ యాజమాన్యం ఒక కోడ్ మీద సుమారు 5 నుండి 8 క్యాంపస్ లు నిర్వహించడం జెగమెరిగిన సత్యం. ఐతే ఇలాంటి క్యాంపస్ లకు ఇంటర్ బోర్డు అనుమతులే కాదు ఫైర్ సేఫ్టీ, అత్యవసర దారి లాంటివి ఏవి ఉండవు వీళ్లకు వర్తించవన్నారు.

**– అఫ్లియేషన్ల కంటే ముందే అడ్మిషన్లు**

అఫ్లియేషన్ల ప్రక్రియ పూర్తవకుండానే హైదరాబాద్ లోని కొన్ని ప్రముఖ ప్రయివేటు, కార్పోరేటు కాలేజీలు అడ్మిషన్లు చేపట్టారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రయివేటు కాలేజీల్లో ఫీజులు పెంచుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని ఇంటర్ బోర్డు అధికారులు చెబుతున్నప్పటికీ, నియంత్రణ కోసం ఏం చేయాలనే అనే అంశాలనే స్పష్టత ఇవ్వడం లేదు. నామమాత్రంగానే ఇంటర్ బోర్డు పనిచేస్తుందని, ప్రయివేటు కాలేజీల ఫీజులు కట్టడి చేయడంలో చొరవ తీసుకోవడం లేదని స్పష్టంగా కనిపిస్తుంది. అనుబంధ గుర్తింపు లేని కాలేజీలు అడ్మిషన్లు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.. అయితే ఈ ఆదేశాలు కేవలం కాగితాల వరకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

**– మండిపడుతున్న నవ తెలంగాణ విద్యార్థి శక్తి అధ్యక్షులు పవన్**

ఫీజుల విషయంలో అదికారులు స్పందిచకపోవడంతో నవ తెలంగాణ విద్యార్థి శక్తి అధ్యక్షులు పవన్ మండిపడుతున్నా. ఏ ప్రభుత్వం ఏర్పడిన ప్రైవేటుకు బలమైన అండగా నిలవడంతో ఇష్టరాజ్యంగ ఫీజులు వసూలు చేపిస్తున్నారు అన్నారు. ఇంటర్ బోర్డు అది కారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఇబ్బందు లు తప్పవని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలలలై నజర్ పెట్టాలని కోరారు. ఫీజుల విషయంలో నిర్లక్ష్యం చేయడం దేనిలకొ అని చెప్పాల్సిన అవసరం ఉంది. ఒకవేళ ఇదే ఫీజు దోపిడీ ఇంటే పిల్లల భవిష్యత్తు లో చదుకునే పరిస్థితి ఉండదన్నారు. ఇన్ని అవతవకలు జరుగుతున్న డీఐఈఓ గారు ఫోన్ లకే కాదు ఆఫీస్ లలో కూడా ఉండక పోవటం మరింత ఆశ్చర్యనికి గురించేస్తుంది. ఏదైనా ఒక కాలేజీ పై పిర్యా దు చేస్తే ఆ పిర్యాదను కాసులుగా మార్చుకుంటూ జోబులు నింపుకుంటు న్నారు అని మండిపడ్డారు. ఇలానే కొనసాగితే రానున్న రోజులలో ఇంటర్ బోర్డు ముందు ధర్నా కు కూడా వెనకబొమని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను అన్ని అనుమతులున్న కాలేజీలో చేర్చాలని ఈ సందర్బంగా కోరారు.




నవతెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కుమార్

# మాజీ సీఎం కేసీఆర్ హాజరు తేదీ మార్పు

తొలిఅడుగు, హైదరాబాద్ : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యేందుకు తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరింత సమయం కోరారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కమిషన్, విచారణకు హాజరయ్యే తేదీని మార్పు చేసింది. వాస్తవానికి జూన్ 5న కేసీఆర్ కమిషన్ ముందు హాజరు కావాల్సి ఉండగా, ఇప్పుడు జూన్ 11న హాజరుకానున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నాణ్యత నియంత్రణ, నిర్వహణ వంటి అంశాలలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీలో కొన్ని పిల్లర్లు కుంగిపోయి, నిర్మాణ లోపాలు బయటపడిన నేపథ్యంలో 2024 మార్చిలో ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కేసీఆర్ తన విచారణ హాజరు తేదీని వాయిదా వేయాలని అధికారికంగా అభ్యర్థించగా, సానుకూలంగా స్పందించిన కమిషన్ అందుకు అంగీకరించింది. అయితే, జూన్ 6న కమిషన్ ముందు హాజరుకానున్న మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఇచ్చే వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్ తన తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. హరీశ్ రావు కేసీఆర్ ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ విచారణలో భాగంగా కేసీఆర్ తొలి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను కూడా కమిషన్ విచారించనుంది. జూన్ 9న ఈటల కమిషన్ ముందు హాజరుకావాల్సి ఉంది. ఈ ముగ్గురు నేతలను ఈ విచారణలో భాగంగా క్రాస్ ఎగ్జామినేషన్ కోసం పిలవడం ఇదే తొలిసారి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తెలంగాణ ఇటీవలి చరిత్రలో ఇది అత్యంత కీలకమైన రాజకీయ విచారణలలో ఒకటిగా పరిగణిస్తున్నారు. ఈ విషయంలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.



## మార్కుక్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 2 : మర్కుక్ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలను గుర్తించి అమ్మ సోనియమ్మ ఈ రాష్ట్రాన్ని ఇవ్వడం చాలా సంతోషంగా గర్వంగా ఉంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి ప్రజా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు విచ్చేస్తుందని తెలిపారు ఇందులో పాల్గొన్న వారు జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేష్ గౌడ్ మరియు వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాకేం యాదగిరి పత్తి నర్సింలు శంకర్ సెట్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి తిరుపతి రెడ్డి నాగిరెడ్డి మేఇస్ మాజీ సర్పంచ్ నర్సింలు గుర్రాల నరసింహులు డాక్టర్ సత్యనారాయణ శ్రీనివాస్ రెడ్డి రవి శంకర్ ఆవుల రమేష్ శ్రీకాంత్ కనకయ్య వెంకటేష్ పుట్ట రవి కిషోర్ బాబి బావ నంద రెడ్డి ప్రభాకర్ సిద్దేశ్వర మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్

తొలిఅడుగు, జనగాం, జూన్ 02 : అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు టాంక్ లఖన్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్ సైడ్ నివసిస్తున్న అనాథలకు అభాగ్యులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు లఖన్ సింగ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం కార్యక్రమం నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్ మద్దెల కార్తిక్ మరియు తదితరులు పాల్గొన్నారు



## గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ఏసిపి నరసింహులు, గజ్వేల్ ఎసిపి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు శంకుస్థాపన



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 2 : సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని మామిడాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు శంకుస్థాపన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వంటిమామిడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాంగిర్ గారు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఏ జెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా గారు, మాజీ జెడ్పిటిసి అర్జున్ గౌడ్ గారు, గజ్వేల్ నియోజకవర్గ జాగృతి సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్ గారు, మామిడాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



– గానుగు పహాడ్ గ్రామములో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డా. దుర్గ ప్రసాద్ చే జెండా ఆవిష్కరించడం జరిగింది

తొలిఅడుగు, జనగామ,జూన్ 02 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా...జెడ్ పి హెచ్ ఎస్ గానుగు పహాడ్ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ డా. దుర్గ ప్రసాద్ చే జెండా ఆవిష్కరణ జరిగింది... 6 వ తేదీ నుండి ప్రారంభం అయ్యే బడి బాట కార్యక్రమం విజయ వంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన గుర్రం సుశీల్ (558) సన్ అఫ్ శ్రీ మల్లయ్య, స్వర్ణలత, గుర్రం క్రాంతి (535), సన్ అఫ్ శ్రీ నగేష్, లలిత, గుర్రం సింధు (519),కుమార్తె రాజు, భాగ్య ను ఉపాధ్యాయ బృందం సన్మానించారు అనంతరం ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బబ్బురి విజయ ని సన్మానించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లింగ రెడ్డి, శ్రీవేణి, నాగార్జున రెడ్డి, నర్సయ్య, శ్యామ్ సుందర్, సత్తయ్య, నీలిమ, నీలా, లీల రజని, బాలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వీవర్స్ కాలనీ 11 వ మరియు 12 వ వార్డు నందు కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 02 : స్థానిక వీవర్స్ కాలనీ 11 వ మరియు 12 వ వార్డు నందు కొత్తగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు అధ్యక్షులు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కొరకు వేచి చూస్తున్న రేషన్ కార్డు రావడం, సన్న బియ్యం , ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ అలాగే సంక్షేమపథకాలు అమలు కావడం వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేస్తున్న కూడా ప్రచారం లో వెనుకపడిందని అన్నారు . ఈ కార్యక్రమంలో 11వ వార్డు అధ్యక్షులు యెనగందుల వెంకటేష్,11 వ వార్డు ఇంచార్జి బొంతపల్లి నాగరాజు,12 వ వార్డు అధ్యక్షులు వంగ యుగంధర్, 12 వ వార్డు ఇంచార్జి శ్రీరాం శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడం శ్రీను, యెనగందుల వెంకటేష్, బిర్రు సత్య నారాయణ, బొంతపల్లి వెంకటేశ్వర్లు(చిన్న), కొండ శ్రీను, గుమ్మడవెల్లి సత్యనారాయణ, కాముని సమ్మయ్య, దోర్నాల యాదగిరి, చక్రాల దేవానంద్,బిర్రు శ్రీను, న్యాలపల్లి విజయ్ ప్రకాష్, బీమనాథం హరీష్, బత్తిని కిషోర్, బిర్రు రవి,యెనగందుల భాను, రచ్చ శ్రీను, గోలి సత్యనారాయణ, యెనగందుల రాజు, బిట్ల అనిల్, కూరపాటి బాలాజీ, బిట్ల శివ, కొండ కిరణ్, కొంగరి మురళి, బిట్ల నవీన్ కుమార్ తదిదరులు పాల్గొన్నారు



## అర్హులైన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటి స్థలాలను ఉద్యోగం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి





తొలిఅడుగు, జనగాం, జూన్ 02 : జనగామ పట్టణంలో ప్రకటనలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా %ూ%2/06/2025 తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర జనగామ జేఏసీ నాయకుడు వంగ భీమ్ రాజ్ మంతెన మణికుమార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అసువులు బాసిన అమరవీరులను వారి కుటుంబాలకు అండగా నిలబడాలి వారి యొక్క స్థితిగతులను ఆర్థిక పరిస్థితులను కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిన అమరుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలి. జనగామ జేఏసీ నాయకుడు వంగ భీమ్ రాజ్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులను గుర్తించాలని జనగామలో 423 రోజులు రిలే నిరాహార దీక్ష నిర్వహించి కోటి సంతకాలు సేకరించి రాష్ట్రపతికి పంపించడం జరిగిందని పదిహేడు వేల మంది ఒకేసారి రక్తదానం చేసే నిరసన తెలియజేయడం జరిగిందని అమూల్యమైన సమయాన్ని డబ్బును కోల్పోయామని తెలంగాణ ఉద్యమం కోసం ఆవశ్యకత కోసం నిధులు నియామకాలు విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలంగాణ ఉద్యమాన్ని శాంతియుతంగా నడిపించామని కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన 250 గజాల ఇంటి స్థలం తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఉండడానికి ఇంటి స్థలాలను డబల్ బెడ్ రూమ్ లో ఇంట్లో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సిఐటియు అండతో వేతనాలు పెంచుకున్న అద్దె బస్సు డ్రైవర్లు





– ఐక్యతలోనే కార్మికుల సమస్యల పరిష్కారం
– సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 02 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అద్దె బస్సు డ్రైవర్లు సిఐటియు అండతో 3000 రూపాయల వేతనాన్ని పెంచుకోవడం జరిగిందని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో పరిధిలోని అద్దెబస్సు డ్రైవర్ల వేతనాల పెంపుదల కోసం, మరియు డిపో పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజుల క్రితం డిపో మేనేజర్ గారికి మరియు బస్సు యజమానులకు లెటర్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈరోజు అద్దె బస్సు డ్రైవర్లు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. దీంతో బస్సు డిపో వద్దకు యజమానులు వచ్చి అద్దె బస్సు డ్రైవర్తో చర్చలు నిర్వహించడం జరిగింది. సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం డ్రైవర్లకు 15వేల రూపాయల వేతనాలు వస్తుండగా ఈరోజు జరిగిన చర్చల ఫలితంగా యజమానులు 18 వేల రూపాయలు వేతనాలు ఇవ్వడానికి అంగీకరించడం జరిగిందని ఫలితంగా 3000 రూపాయలు వేతనాలు పెరిగాయని, ఒకటి జూన్ 2025 నుండి ఈ వేతన ఒప్పందం రెండు సంవత్సరాలు పాటు అమలు ఉంటుందని అన్నారు. అనంతరం ప్రజ్ఞాపూర్ డిఎం గారితో రోజువారి వస్తున్న చర్చించడం జరిగింది డిఎం గారు స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో బస్సు యజమానులు నందు, శ్రీనివాస్, కిషోర్, యూనియన్ నాయకులు ప్రవీణ్ నర్సింలు నాగిరెడ్డి లక్ష్మారెడ్డి శ్రీకాంత్ సంపత్ రెడ్డి మల్లేశంసంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## భగవద్గీత పోటీలో బంగారు పథకం సాధించిన ప్యారసాని రాములు :



తొలిఅడుగు, షాద్ నగర్, జూన్ 2 : షాద్ నగర్ : విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన గీతా మైత్రి మిలన్ సంస్థ వారు రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నిర్వహించిన భగవద్గీత పోటీలలో షాద్నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పారసాని రాములు ఈ పోటీలలో పాల్గొని భగవద్గీతలో 18 అధ్యాయాలకు 700 పద్యాలను అలవోకగా ఆలపించి విజేతగా నిలిచారు. ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించినందుకు నాకు చాలా గర్వంగా ఉంది. గెలుపొందిన విజేతకు సమస్త అధ్యాపకులు అశు గోయల్ చేతుల మీదుగా బంగారు పథకాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షుడు స్వరాజ్ బాబు కార్యదర్శి నక్క నరసింహులు ఇతర సభ్యులు రాములును అభినందించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం:



**23 సంవత్సరాల తర్వాత ఒకే దగ్గర కలిసిన పూర్వ విద్యార్థులు**

తొలి అడుగు, కల్వకుర్తి, జూన్ 2 కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్లు ) : ఆమనగల్లు పట్టణంలో స్పందన కోచింగ్ సెంటర్ లో 2001 2002 ఎస్ఎస్సి బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు అమంగల్ పట్టణంలోని బిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి అప్పటి ఉపాధ్యాయులు విద్యాబోధన నేర్పిన పద్యాలను చాంద్ పాషా వారి శివలింగం లను ఘనంగా సన్మానించి స్నేహితులందరూ కలిసి విద్యాబోధన నేర్పిన గురువులను ఆశీర్వచనం తీసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని స్నేహితులు చాలా ఆనందం వ్యక్తం చేశారు అప్పట్లో చేసిన చిలిపి పనులను గుర్తు చేసుకొని స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు ఈ కార్యక్రమంలో ఎర్రవోలు రాజు నిరంజన్ తోట కృష్ణ కిషోర్ శంకర్ స్వాతి బ్రాహ్మండ చంద్రకళ ఉమా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుక



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 02 : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని టీఎన్జీవో జిల్లా కార్యాలయావరణలో సోమవారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుమన్ మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలి ఉద్యమాలలో అసువులు బారిన అమరవీరుల త్యాగఫలమే నేడు జరుపుకుంటున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు అతిక్ అహ్మద్, కెపి సునీత, ప్రకాష్, కోశాధికారి దినేష్ బాబు, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, ఇందిర, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ , టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్, రాజేశ్వర్, శ్రీరాములు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



తొలి అడుగు, హుజురాబాద్, జూన్ 02 : కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధ ఆశ్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు హుజురాబాద్ బిఆర్ఎస్ యూత్ నాయకులు మోరే మధు ఆధ్వర్యంలో ఘనంగా చేయడం జరిగింది. కేక్ కట్ చేసి ఫ్రూట్స్ బ్రెడ్ పిల్లలకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమని, తెలంగాణ రాష్ట్రంలో దళితుల ఆర్థిక వ్యవస్థ బాగుపడాలని దళిత బంధు పథకం అమలులో ప్రత్యేక పాత్ర పోషించిన వ్యక్తి బండ శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం లో పూర్తిస్థాయిలో దళిత బంధు అందించడంలో కృషిచేసిన బండ శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని వారు తెలిపారు.

## స్నేహ సొసైటీలో అవతరణ దినోత్సవ వేడుకలు

**– జాతీయ జెండా ఆవిష్కరించిన సిద్ధయ్య**



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 02 : నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి దివ్యాంగ పాఠశాలలు , హెచ్ఐవి నివారణ కార్యక్రమంల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్, కార్యదర్శి, ఎస్.సిద్దయ్య పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎందరో వ్యక్తులు ప్రాణం చేశారని దీని కొరకు 1200 మంది తెలంగాణవాసులు వారి జీవితాలను త్యాగం చేశారని వారిని అందరిని స్మరించుకొని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే అజెండాతో తెలంగాణ రాష్ట్ర వాదం గట్టిగా వినిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని నేడు తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ యువత స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుందని తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కోశాధికారి శివప్రసన్న, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన రావు, టి ఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులలో పని చేసే సిబ్బందిని సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఎన్. విమల, ఉపాధ్యాయురాలు, అన్విత కౌన్సిలర్, ఇంద్రాణి, ఉపాధ్యాయురాలు, రవిరాజ్ అవుట్ రీచ్ వర్కర్లు ఉన్నారు.అనంతరం స్నేహ సొసైటీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులైన ఎస్ జ్యోతి, పి రాజేశ్వరి, బాబా గౌడ్, జీవన్రావు, సిద్దయ్య, ప్రమీల, బాలరాజు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, అందుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, స్నేహ టి ఐ సిబ్బంది, హెచ్ఆర్జీలు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**– పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 2 : కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6, 7 వ వార్డుల లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే కార్మికులకు లబ్ధి జరుగుతుందన్నారు గత ప్రభుత్వం మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు వారికి సమయానికి వేతనాలు ఇవ్వక తీవ్ర ఇబ్బందుల గురిచేసారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి కార్మికులకు ఇతర రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలు సమయానికి చెల్లిస్తుంది అన్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ పాత్ర అమోఘమైంధి అన్నారు పారిశుద్ధ కార్మికులకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు తంజముల్ మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్ ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ వాహిద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్ వు డెం శ్రీనివాస్ రెడ్డి చిట్కుల శివారెడ్డి మన్నే అరుణ్ కుమార్ జోగిని లక్ష్మణ్ పూజారి శ్రావణ్ కుమార్ కృష్ణ మహేష్ చారి బాబు ముత్యాలు వంక నరసింహులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నెల్లుట్ల గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది






తొలిఅడుగు, జనగామ,జూన్ 02 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని నెల్లుట్ల గ్రామంలో తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నెల్లుట్ల గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనుతల సుధీర్ రెడ్డి నల్ల లక్ష్మయ్య నల్ల మైసయ్య నరగోని లింగమూర్తి కోయడ భాస్కర్ మారబోయిన కొమురయ్య నల్ల లక్ష్మయ్య గారు నల్ల పెద్ద మైసయ్య నల్ల మల్లయ్య బోట్ల రాజు మైనార్టీ నాయకులు ఎండి అజామ్ ఎండి రియాజ్ ఎండి అక్బర్ మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్ వెంకటేష్ నెల్లుట్ల గ్రామం యూత్ అధ్యక్షులు గొంగల్ల రాజు మండల సోషల్ మీడియా నల్ల విజయ్ యువ నాయకులు చిటూర్ అమృత్ శ్రీకాంత్ దామర లక్ష్మణ్ దామర కరుణాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంటి పైకప్పు నిర్మాణానికి .. ట్రస్టుల ద్వారా ఆర్థిక సహాయం...



తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 2 : కల్వకుర్తి నియోజకవర్గం (కడ్తల్) : కడ్తాల్ మండలం 13వ వార్డు కు చెందిన ముసలి నరసింహ నిరుపేద కుటుంబానికి చెందిన వారు అని స్థానిక యువకుల నుండి విషయం తెలుసుకుని వారి ఇంటి పైకప్పు నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 10000,రూపాయలు గంప లక్షమయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా 5000 రూపాయలు .మొత్తం 15000 రూపాయలు స్థానిక నాయకుల చేతుల మీదుగా ట్రస్టు చైర్మన్ గంప వెంకటేష్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నిరుపేదలకు కల్వకుర్తి నియోజక వర్గంలో ఎక్కడ ఆపద వచ్చిన మా ట్రస్టుల ద్వారా మా వంతుగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఇప్పటికే నిరుపేద కుటుంబాలకు ఇళ్ల నిర్మానాలు,నిరుపేద గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ,నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం,క్రీడాకారులకు ఆట వస్తువులు అందుచేత, ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని మాట్లాడడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ కడ్తాల్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గూరీడూరు లక్ష్మి నరసింహారెడ్డి, మండల రైతు అధ్యక్షులు జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీ లు లచ్చి రామ్ నాయక్, బోప్పిడి గోపాల్ బండి చంద్రమౌళి, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, జంగయ్య యాదయ్య, గ్రామ రైతు అధ్యక్షులు మంగళపల్లి నరసింహ, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, కడ్తాల్ గ్రామ అధ్యక్షులు కొప్పు కృష్ణ, యువజన నాయకులు సిద్ది గారి సురేష్ ఒగ్గు మహేష్ సిద్దిగారి వెంకటేష్ ముసలి మహేష్, సిద్ది గారి దాసు, మహేష్ రాయి కంటి సురేష్, యాదయ్య, గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సరిహద్దు బోర్డులు ఏర్పాటు




తొలిఅడుగు, ప్రకాశం, జూన్ 02 : ప్రకాశం జిల్లా కొమరోలు మండల పరిధిలోని రహదారులపై సోమవారం స్థానిక ఎస్సై నాగరాజు సరిహద్దు.సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారి, అమరావతి కడప రాష్ట్రీయ రహదారి, గిద్దలూరు మరియు కొమరోలు రహదారులపై కొమరోలు పోలీస్ స్టేషన్ సరిహద్దు పరిధిని సూచిస్తూ సీఐ రామకోటయ్య, ఎస్ఐ నాగరాజు నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలో వాహనదారులు ప్రజలు సంప్రదించేందుకు ఈ బోర్డులోని ఫోన్ నంబర్లు ఉపయోగపడతాయని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

- పోరాటంలో మిన్న ఫలాలు అనుభవించడంలో సున్నా
- సింగరేణి కాంటాక్ట్ కార్మికుల ఆర్థిక సామాజిక స్థితిగతులపై నాయకులు ఆవేదన





తొలిఅడుగుణ మణుగూరు, జూన్ 02 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జూన్ రెండవ తేదీ సోమవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణుగూరు ఏరియా పివి కాలనీ మల్లారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తెలంగాణ తల్లి మెడలో పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాలు ప్రధాన లక్ష్యంగా దీర్ఘకాలం సాగిన తెలంగాణ పోరాటంలో అనేకమంది అమరులు అయ్యారని వారి త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు నేటి వరకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని యూస్ అండ్ త్రో వాడుకో వదిలేయ్ అన్న సూత్రాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుచేతనో పాలకులు కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపు సమస్యను క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరించలేదని ఆయన వాపోయారు. చిరు జీతాలతో కుటుంబ పాషణ ఎంతటి భారమైందో ఏ కాంటాక్ట్ కార్మికున్ని కదిలించినా కన్నీళ్లతో తమ కడుపులో కష్టాన్ని చెప్పుకుంటారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికన్నా తమ బ్రతుకుల్లో వెలుగు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి.హతిరామ్, జి.రమేష్, భోగి ఉపేంద్ర, వేముల మేరీ, రాంబాయి, నిర్మల, నాగేశ్వరరావు, నాగరాజు, మడకం మంగయ్య, బక్కయ్య, కారం భీమ్, గంట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు



తొలిఅడుగుణ మణుగూరు, జూన్ 02 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ నందు రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించి మౌనం పాటించారు తరువాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన %మీూా% పాయం. అనంతరం కార్యక్రమని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్రం ఎన్నో ప్రాణ త్యాగాలతో సిద్ధించిందని నీళ్లు నిధులు నియామకాలు ప్రధానాంశాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్రం ఇస్తే తెలంగాణకు న్యాయం చేయాలని యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్నటువంటి సోనియాగాంధీ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఇచ్చినటువంటి సోనియాగాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, కింటాకి 500 రూపాయలు బోనస్, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్లు కరెంటు, అమలు చేస్తుందని తెలిపారు, అన్ని వర్గాల ప్రజలకు %ూజ ూ దీజ% మైనారిటీ ప్రజల యొక్క సంక్షేమ కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం పాటుపడుతుదని తెలిపారు, పినపాక నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పినపాక శాసన సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్,టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కూచిపూడి బాబు,%శ్రీచీఖజ% సెక్రటరీ సామ శ్రీనివాస్ రెడ్డి,పినపాక నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి,మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య,యూత్ ప్రెసిడెంట్ సతీష్,గాండ్ల సురేష్, బొగ్గ ముఠా అధ్యక్షుడు నిరుడు రాంబాబు, కనకయ్య మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ముగ్గు పోసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్

- ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు వెంకటరత్నం ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వొడితల ప్రణవ్
- నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు విషయంలో నాకు సహకరించిన ఏఎంసీ వైస్ చెర్మన్ సతీష్ రెడ్డి మరియు యూవజన కాంగ్రెస్ జమ్మికుంట వైస్ ప్రెసిడెంట్ దేవునూరి వినయ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- లబ్దిదారుడు వెంకట రత్నం



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 02 : జమ్మికుంట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ది దారుడు అయినటువంటి సిహెచ్.వెంకటరత్నం తన స్వంత జాగాల ఇళ్ళు నిర్మించుటకు ముగ్గు పోసే కార్యక్రమానికి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నిరుపేదల కల సహకారం చేసింది , చేసేది ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలపడం జరిగింది. లబ్దిదారులు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.మాకు సహకరించిన మార్కెట్ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్ కి ప్రత్యేక కృత్తతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ , మాజీ వైస్ చైర్మెన్ దేశిని స్వప్న కోటి మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,యూత్ నాయకులు , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా 2 రాన్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 02 : హుజురాబాద్ : పట్టణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పట్టణాన్ని నివాసయోగ్యమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 100 రోజుల ప్రణాళికలో భాగంగా, హుజూరాబాద్ వాకర్స్ అసోసియేషన్, పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 2%ఖ% రన్ నిర్వహించారు.ఉదయం 5:30 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభమైన ఈ 2%ఖ% రన్ కార్యక్రమం సాయిరూపా ఫంక్షన్ హాల్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన గల బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుజూరాబాద్ ఏసీపీ మాధవి మాట్లాడుతూ%ఆ% పట్టణ ప్రజలంతా కలిసికట్టుగా పని చేసి హుజూరాబాద్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 2%ఖ% రన్‌లో విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా రూ. 1,500/-లు, ద్వితీయ బహుమతిగా రూ. 1,000/-లు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తర్వాత, పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఉదయం 8:30 గంటలకు కమిషనర్ జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. పారిశుద్ధ్య రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం కార్యాలయం నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి, అమరవీరులకు నివాళులు అర్పించారు. స్థానిక 15వ వార్డు పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించి, జంగిల్ క్లియరెన్స్ చేపట్టినారు.ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ సీఐ కరుణాకర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, సీనియర్ సహాయకులు జె. శ్రీకాంత్, ఎండి. రషీద్, వార్డు అధికారులు, మెప్మా %ౄ%లు, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# మినీ స్టేడియం రాకుండా కాంగ్రెస్ కుట్ర..
# ఏ హోదాతో ప్రణవ్ బాబు ప్రభుత్వ పనులకు హాజరు!?

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 02 : హుజురాబాద్ ప్రాంత క్రీడాకారులకు, ప్రజలకు ఎంతో ఉపయోగపడే మిని స్టేడియంను రాకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని, దీంతో క్రీడాకారులకు నష్టమని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకుడు కొలిపాక సమ్మయ్య అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంఎల్ సిగా, విప్ గా పనిచేసిన ప్రస్తుత యంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల భవిష్యత్తు కోసం 10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే మినీ స్టేడియంలో మంజూరు చేయించారని, కేవలం మంజూరే కాకుండా పనులు ప్రారంభించి కొంత నిర్మాణం కూడా జరిగిందని ప్రభుత్వం మారడంతో ప్రజలకు కౌశిక్ రెడ్డికి పేరు రావద్దని ఉద్దేశంతో కాంట్రాక్టర్కు బిల్లులు రాకుండా అడ్డుకున్నారని అన్నారు. బిల్లులు రాక కాంట్రాక్టర్ మిగతా పనులు చేయకుండా ఆపారని అన్నారు. కానీ ఈ ప్రాంత అభివృద్ధి ఇష్టం లేని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు రూ. 10 లక్షలతో వాకర్స్ ట్రాక్ ఏర్పాటు చేసి మినీ స్టేడియం ఏర్పాటును అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత క్రీడాకారులు ప్రజలు స్టేడియం నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా. ఇక్కడ పోటీచేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు తనను తిరస్కరించిన ఈ ప్రాంత ప్రజలపై కక్ష తీర్చుకొనేందుకు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అధికార పార్టీలో ఉండి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా వున్నా రాజకీయ విద్యార్థి ప్రణవ్ బాబుకి చేతనైతే మినీ స్టేడియంకి మంజూరైన 10 కోట్ల రూపాయలను ప్రభుత్వం నుండి విడుదల చేయించి స్టేడియాన్ని నిర్మించేందుకు కృషి చేయాలిగాని ఓట్ల రాజకీయాలు చేయడమెందుకని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ లో మినీ స్టేడియం నిర్మించాలని ఈ ప్రాంత క్రీడాకారులు అప్పటి టిడిపి ప్రభుత్వ హయాం నుండి రెండేళ్ల క్రితం వరకు ప్రతి నాయకులను వేడుకునేవారని అన్నారు. గతంలో ఇదే హైస్కూల్ గ్రౌండ్లో మినీ స్టేడియం కోసం శంకుస్థాపనలు సైతం జరిగిన విషయం ఈ ప్రాంత ప్రజలకు తెలుసని అన్నారు. కానీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాత్రం ప్రజల క్రీడాకారుల కోరిక తీర్చడం కోసం అప్పటి సీఎం కేసీఆర్ వద్ద ప్రజల కోరిక తెలిపి 10 కోట్లు మంజూరు చేసి క్రీడాభివృద్ధికి కృషి చేశాడని ఆయన అన్నారు. మిని స్టేడియం చరిత్ర తెలివని ప్రణవ్ బాబు కౌశిక్ రెడ్డిపై కోపంతో క్రీడాకారులకు నష్టం చేస్తూ 10 లక్షల వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించాడని అన్నారు. మినీ స్టేడియం కాంట్రాక్టు పనులు పూర్తిగా రద్దు కాకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి అదే స్థలంలో కేవలం 10 లక్షలతో వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభించడం ఏమిటని ఆయన పేర్కొన్నారు. నిజంగా ప్రణవ్ బాబుకు హుజురాబాద్ అభివృద్ధి పట్ల ప్రేమ ఉంటే మినీ స్టేడియం కు మంజూరైన 10 కోట్లకు మరో కోటి రూపాయలు అదనంగా మంజూరు చేయించి మరిన్ని సౌకర్యాలు స్టేడియంలో కల్పిస్తే బాగుండేదని ఆయన అన్నారు. ప్రభుత్వ పనులను ప్రణవ్ బాబు ఏ హోదాతో ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి చేయడంలో నిధులు తేవడంలో కౌశిక్ రెడ్డితో ప్రణవ్ బాబు పోటీ పడాలి తప్ప వచ్చిన నిధులను వెనక్కి వెళ్ళే విధంగా కుట్ర చేయడం, ఏ హోదా లేకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన రాదనే విషయం ప్రణవ్ బాబుకు తెలియదా..? అని ఆయన అన్నారు. మునిసిపల్ అధికారులు సైతం ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రణవ్ బాబును ఎలా పాల్గొన నిస్తారని, అధికారిక కార్యక్రమాల్లో ప్రభుత్వ పదవులు లేని వారిని అధికారులు ఎలా అనుమతిస్తారని, మరోసారి ఇలా జరిగితే అనుమతించిన అధికారులపై కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి టిఆర్ఎస్కే పట్టం కడతారని సమ్మయ్య పేర్కొన్నారు.



**– ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకుడు కొలిపాక సమ్మయ్య**

## తెలంగాణ అమరవీరుల త్యాగమే ప్రత్యేక రాష్ట్రం సాధనకు మూలాధారం





తొలి అడుగు, హుజురాబాద్, జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్ హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై ఇవాళ్టి వరకూ కొనసాగుతున్న అభివృద్ధి, చైతన్యంప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఫలాలు ప్రతి ఇంటికి చేరి ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెల్లి తెలియాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ హుజురాబాద్ మండలంలోని కొత్తగా ఏర్పడ్డ అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీ వద్ద రాష్ట్ర అవతరణ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ సార్ రావడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు గారు, కందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాంబయ్య, అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇమ్మడి రాజయ్య, కొండి సమ్మిరెడ్డి, పానుగంటి కిరణ్ రెడ్డి, ఎండి నూరుల్లా, రిటైర్డ్ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఇమ్మడి కుమార్ స్వామి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మాజీ వార్డ్ మెంబర్లు, కారోబర్ రమేష్ , తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు




**– ఎందరో ఉద్యమకారుల ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరింది.**

**– తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దేవస్థానం ముందు సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది.**

తొలి అడుగు ప్రతినిధి,హుజురాబాద్, జూన్ 02 : ఈ సందర్భంగా, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని బలిదానాలు చేసుకోవద్దని తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని అన్నారు. కానీ 10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేవని,కెసిఆర్ కుటుంబం బాగుపడింది కానీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేరు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,10 లక్షల వరకు పెంపు,రైతు రుణ మాఫీ,రైతు బరోసా,సన్న బియ్యం పంపిణీ,భూ భారతి,సుమారు 60,000 వేల ఉద్యోగాలు,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,రాజీవ్ యువ వికాస క్రింద యువతి యువకులకు సబ్సిడీ లోన్లు ఈ విధంగా ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలన లో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మరియు మంత్రులు పాటు పడుతున్నారని కొనియాడారు,రాష్ట్రంలోని గ్రామాల్లో,మున్సిపాలిటీలో మౌలిక వసతులు చేపట్టడం కోసం అనేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు,ఇప్పుడు దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిషాల పరమేష్ గోలి కిరణ్ కిషన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లేష్ రాజేందర్ రామ్ రెడ్డి నగేష్ శ్రీనివాస్ దేవస్థానం సిబ్బంది మోహన్ మల్లారెడ్డి సురేందర్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజు ఆద్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 02 : తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నేడు భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో పార్టీ ఆఫీసు ముందు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా కొలకాని రాజు, శీలం శ్రీను, జీడి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి పెట్రోల్ ఒంటిపై పోసుకొని మంటల్లో కాలుతూ కూడా జై తెలంగాణ నినాదాలతో ఉద్యమాన్ని ఉధృతం చేశారని, ఆయన బాటలోనే పోలీసు కిష్టయ్య, యాదయ్య లాంటి వాల్లు దాదాపు పన్నెండు వందల మంది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలర్పించి తెలంగాణ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర కల సాకారం చేశారని వారిని స్మరించుకున్నారు, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కొత్త జిల్లాలకు ఏ ఒక్క దానికి కనీసం శ్రీకాంతాచారి పేరు పెట్టలేదని కనీసం అమరవీరులు పుట్టిన మండలాలకు కూడా అమరవీరుల పేరుతో మండలాలను ఏర్పాటు చేయకుండా కెసిఆర్ కుట్ర చేశారని, కేవలం తను ఒక్కడే తెలంగాణ తెచ్చినట్లు ప్రచారం చేసుకొని నీళ్ళు, నిధులు, నియామకాలు పేరుతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు మాత్రమే రాజ్యాంగ పదవులలో నియమించారని, ఉద్యమకారులకు కానీ నిరుద్యోగులకు కానీ ఉద్యోగాలు కల్పించలేదని విమర్శించారు, మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకొని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా ఆరు గ్యారంటీలు అంటూ వంద హామీలు ఇచ్చి ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయడం లేదని బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా తెలంగాణ ప్రజలను మోసం చేశాయని కొలకాని రాజు అన్నారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, పల్లెపు రవి, మోతె స్వామి, అప్పం మధు, ఇటుకాల స్వరూప, ఎదులాపురం అశోక్, పత్తి జనార్ధన్, కొమ్ము అశోక్, నిరుపరాణి, కేస స్వరూప, గంగాభవాని, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, శ్రీవర్ధి ప్రవీణ్, శనిగరపు రవి, రామస్వామి, బల్సుకూరి రాజేష్, కాసర్ల రాములు, పీజేఆర్, ఉడుగుల మహేందర్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్, తూడి రవిచందర్, పూల్లూరి ప్రశాంత్, గుర్రం పరుశురాములు, పోడెటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన ఏసిపి మాధవి సీఐ రామకృష్ణ గౌడ్



తొలిఅడుగు,హుజురాబాద్ జూన్ 02 : జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాకు సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి బందోబస్తు గురించి కమిటీకు సలహాలు,సూచనలు ఇచ్చినారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చెప్పినారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి కి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్అబ్బాస్, ఇమ్రాన్, ఇర్ఫాన్, సమీర్, అక్రమ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం..



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 02 : జిల్లెడ్ చౌదరిగూడ మండల చింతకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితం విద్యార్థుల దృడ సంకల్పంతో తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగుడా మండల చింతకుంట గ్రామపంచాయతీ కార్యాలయం లో అంగన్వాడి మరియు పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను, ఎగరవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను అడుగడుగునా అవమాన పరుస్తున్న అప్పటి పాలకులు పట్టించుకోలేని పరిస్థితి ఉండేదని, ఆ పరిస్థితుల నుంచి నేడు ఆత్మగౌరవంతో తెలంగాణ గడ్డపై తలెత్తుకొని నిలిచే విధంగా స్వరాష్ట్రాన్ని సాధించుకొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఇవే మ ఘన నివాళులు జోహార్లు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి , డి. యాదయ్య, విద్యార్థి సంఘ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, అంగన్వాడి టీచర్లు వసంత, అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు, రేణుక, స్వాతి, గ్రామ నాయకులు, కుమార్, పాండు, రామ్ చరణ్,బాలు, విశాల్, ప్రకాష్, మరియు పార్టీ నాయకులు ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాకు అడుగడుగున అవమానాలే

- ఎంపీడీవో ఆఫీస్ వద్ద కనిపించని మహాత్మా గాంధీ చిత్రపటం
- నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన నాగిళ్ల గోపాల్ గుప్తా
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి తిలకం పెట్టకుండానే పూలదండలు వేసిన నేతలు
- తాసిల్దార్ ఆఫీస్ వద్ద చెప్పులతోనే జెండా ఎగరవేసిన అధికారులు
- ఆర్డీవో ఆఫీస్ వద్ద జర్నలిస్టులను అవమానించిన ఎమ్మెల్యే
- ఆవిర్భావ వేడుకల్లో కస్సుబుస్సు లాడుకున్న అధికార పార్టీ నేతలు
- ఆవిర్భావ వేడుకల్లో అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

తొలి ఆడుగు, -షాద్ నగర్, జూన్ 02 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో జాతీయ జెండాకు అడుగడుగున అవమానాలు ఎదురయ్యాయి. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపించింది. ఫరూక్ నగర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసే సమయంలో మహాత్మా గాంధీ చిత్రపటం పెట్టకపోవడంపై నేతలు, ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి ఉద్యమ నాయకుని చిత్రపటం ఎందుకు పెట్టలేదని తొలి దశ ఉద్యమకారులు నాగిళ్ల గోపాల్ గుప్తా అధికారుల తీరుపై మండిపడ్డారు. మహాత్మా గాంధీ చిత్రపటం పెట్టకపోవడం జాతీయ జెండానే అవమానించడం అని వాపోయారు. అక్కడినుండి కార్యాలయం ముందు ఉన్న తెలంగాణ రాష్ట్ర సాధన ముఖ్య నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి తిలకం పెట్టకుండానే నేతలు పూలమాలలు వేసి మమ అనిపించుకున్నారు. ఎన్నో వేయప్రాయాసాలకు ఓర్చుకొని రాష్ట్ర సాధనలో మొదటి పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను అవమానించడమేనని ఉద్యమకారు లు వాపోతున్నారు. ఫరూక్ నగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసే సమయంలో కార్యాలయంలో పనిచేసే రమేష్ అనే వ్యక్తి చెప్పులు వేసుకునే జెండాను ఎగరవేయడం తీవ్రంగా అవమానించారని ఉద్యమకారులు ఆరోపిస్తున్నారు. ఆర్డిఓ కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేసే సమయంలో అక్కడ ఉన్న జర్నలిస్టులను అవమానించే విధంగా నేతలు, ఎమ్మెల్యే వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు సైతం పని చేశారన్న విషయాన్ని గ్రహించాలి. ఉద్యమంలో పని చేసిన సీనియర్ జర్నలిస్టులను సన్మానించడంతోపాటు మిగతా వారిని కూడా సన్మానిస్తే ఎంతో బాగుండేది. కానీ కొందరికి మాత్రమే సన్మానించి మిగతా వారిని అవమానించే విధంగా ఎమ్మెల్యే వ్యవహరించడం ఏమాత్రం సరికాదు. తాము కూడా తెలంగాణ ఉద్యమంలో పని చేయడంతో పాటు ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుపోవడంలో తమ పాత్ర కూడా కొంత మేరకు ఉందని చెప్పవచ్చు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున జర్నలిస్టులను ఎమ్మెల్యే అవమానించే విధంగా వ్యవహరించడం ఎంతగానో కలచివేసింది.



**అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా చేయాల్సిన కార్యక్రమాలను చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. జాతీయ జెండా ఎగురవేసే సమయంలో ఎవరెవరి ఫొటోస్ పెట్టాలో కూడా తెలియకుండా అధికారం వ్యవహరిస్తున్నారంటే వారి నిర్లక్ష్యానికి అర్థం పడుతుందని వాపోయారు. కాలు సమయాల్లో తమకు సమాచారం ఇవ్వండి అని పోలీసులు పదేపదే వస్తుంటారు.. కానీ అఫీషియల్ ప్రోగ్రాం ఉన్న సమయంలో పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడంలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు కాన్వాయ్ పెట్టాల్సిన సమయంలో పోలీసులు రాకుండా ఉండిపోవడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడమే తాము చేసిన తప్పిదమా అని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారులు బాధ్యతలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని మరోమారు హెచ్చరించారు.

**ఎమ్మెల్యే సాక్షిగా కస్సుబుస్సులాడుకున్న అధికార పార్టీ నేతలు**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాక్షిగా అధికార పార్టీ నేతలు ఒక్కసారిగా కస్సుబుస్సు లాడుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారులకు సన్మానిస్తున్న సమయంలో అధికార పార్టీ నేతలు ఒక్కసారిగా కస్సుబుస్సు లాడుకున్నారు. ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి సభ్యుడు పి. వెంకట్రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ లు తాము ఉద్యమంలో పనిచేశామంటే.. లేదు లేదు తాము ఉద్యమంలో పనిచేశామంటూ ఒకరిపై ఒకరు కస్సుబుస్సు లాడుకున్నారు. అక్కడే ఉన్న ఎమ్మెల్యే విషయాన్ని గ్రహించిన కొద్దిసేపు ఓపిక పట్టుకోండి అంటూ ఇరువురిని సముదాయించారు. కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు బాలరాజు గౌడ్ ని ఒకవైపు.. వెంకట్రాంరెడ్డిని మరోవైపు తీసుకువెళ్లి సముదాయించారు. ఉన్నఫలంగా ఇలా కస్సుబుస్సులాడితే పార్టీకి చెడ్డపేరు వస్తుందని.. ఓపికగా ఉండాల్సిన అవసరం నాయకులకు ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సూచించారు..

## షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 02 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు షాద్ నగర్ పట్టణ కోర్టు కాంప్లెక్స్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పట్టణ సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, పట్టణానికి చెందిన పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు హాజరయ్యారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలను ఆలపించగా, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి కుమార్తె స్నిగ్ధ తెలంగాణ గీతాన్ని అద్భుతంగా ఆలపించి అందరినీ ఆనందపారవశ్యంలో ముంచెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నారికేళం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కోర్టు సిబ్బందితోపాటు, నియోజకవర్గ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల కోర్టు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ఘనంగా జరగడం పట్ల న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి అంతారం నర్సింలు, లైబ్రరీ సెక్రెటరీ బొమ్మగళ్ల రమేష్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ రహమత్, లేడీ రిప్రజెంటేటివ్ జయమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రేపల్లె విజయ్ కుమార్ గౌడ్, పబ్బే శ్రీశైలం, విజయ భాస్కర్, రూప్ సింగ్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 02 : తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితం, కెసిఆర్ పోరాటపటిమా, దృఢ సంకల్పం తో తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను, గులాబీ జెండాను ఎగరవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన మాట్లాడారు. దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప మనిషి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, మేధావి, ఆదర్శమూర్తి మన కేసీఆర్ అని, యేండ్ల నాటి నుంచి తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న కెసిఆర్ నాయకత్వంలో ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకెళ్లి స్వరష్టాన్ని సాధించే విధంగా ఆయన చేసిన పోరాట ఉద్యమ తీరు ఆదర్శనీయమని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను అడుగడుగునా అవమాన పరుస్తున్న అప్పటి పాలకులు పట్టించుకోలేని పరిస్థితి ఉండేదని, ఆ పరిస్థితుల నుంచి నేడు ఆత్మగౌరవంతో తెలంగాణ గడ్డపై తలెత్తుకొని నిలిచే విధంగా స్వరాష్ట్రాన్ని సాధించుకొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. స్వరాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తన పదేళ్ల పాలనలో సకల జనులకు సంక్షేమ పథకాలు అందించి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడ్డారని, ఎన్నో నూతన పథకాలకు శ్రీకారం చుట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రైతు రుణమాఫీ వంటి పథకాలు తెలంగాణ రైతుల ఆత్మగౌరవానికి ప్రతికగా నిల్చాయని, ఈ పథకాలతో రైతు ధైర్యంగా తన పంటలను సాగుచేసుకొని ఆదాయాన్ని పొందారని గుర్తు చేశారు. ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు వంటి ఎన్నో కార్యక్రమాలు పేద ప్రజల్లో కొత్త వెలుగులు నింపాయని చెప్పారు. పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గ్రనీయమైన అభివృద్ధి సాధించిందని, ఐటీ రంగంలో ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నామని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శాలపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రాథమిక పాఠశాల లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ శారద ప్రవీణ్ ఎంపీటీసీ లలిత జయరాజు విద్యాసాగర్ రెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు .ప్రథమిక పాఠశాలలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం చాలా మార్పులు చేర్పులు జరిగాయని ఇప్పుడున్న ఉపాధ్యాయురాలు వచ్చాక పిల్లలు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిస్తున్నారు పాఠశాల ఆవరణమంతా ఆహ్లాదకరంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు . దీనికి గాను ఈ రోజు ప్రైవేటు స్కూల్లాలో చదువుకునే పిల్లలు సైతం ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్లు కొత్తగా తీసుకున్నాబు ఈ క్రమంలో ప్రజలు విద్యార్థులు గ్రామస్తులు తల్లిదండ్రులు సమక్షం లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పండ్లు పంపిణి చేసారు .



## భీంపల్లి గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో హుండీ చోరీ

తొలిఅడుగు, కమలాపూర్, జూన్ 02 : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామం లో ఎల్లమ్మ దేవాలయంలో హుండీని గుర్తు తెలియని దుండగులు దొంగలించడం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం 31 తేదీ రాత్రి వేళలలో ఈ చోరీ జరిగి ఉంటుంది అని 1 వ తేదీ న కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ కి పిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు .కానీ రెండు రోజులు గడుస్తున్నా సంభాథితా సీఐ దర్యాప్తు చేయకుండా చోద్యం చేస్తున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు .తక్షణమే దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని ఎల్లమ్మ దేవాలయం చైర్మన్ చింతల సుభాష్ వైస్ చైర్మన్ చింతల రంజిత్ మరియు గ్రామా ప్రజలు కోరారు .



## బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..వొడితల ప్రణవ్

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 02 : హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ గతంలో నేను చాలా సార్లు చెప్పాను బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఒకటే సాక్షాత్తు కెసిఆర్ కూతురే చెప్తున్నారు. బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు ఒకటిగా వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు.




## మన పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దాం?

తొలిఅడుగు, గుండాల, జూన్ 2 ,:- తల్లిదండ్రులు తమ పిల్ల,లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా గుండాల మండలంలోని కాచనపల్లి మామ కన్ను ముత్తాపురం గుండాల లో ప్రచార జాతర నిర్వహించి గుండాల సెంటర్ల గ్రూప్ మీటింగ్ ఏర్పాటు చేశారు తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. ఈ ప్రచార జాతాలోరాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి వరలక్ష్మి,జిల్లా కార్యదర్శి ఇ.హథీరాం,పి. జయరాజు ఇల్లందు మండల అధ్యక్షులు ఏ. రాంబాబు, ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, .కార్యదర్శి జె శ్రీను,%ఎ% శేషగిరి సీనియర్ సభ్యులు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

